# వోరంతిపళ్ళెం

## వివిన మూర్తి

‖ సోగ్గాడే చిన్నినాయనా! ఒక్క పిట్టనయిన పటలేడె చిటినాయనా!'

వేళాకోళం చేసోంది లౌడ్‌స్పీకర్. పందిరిరాటల చుటూ తిరుగుతూ 'చల్ల' అమ్ముతున్నారు పిల్లలు అక్కడ ఉన్న కుర్చీలన్నీ యించు మించు నిండిపోయి ఉన్నాయి. కొందరు వీధి అరుగుమీద పేకాడుతున్నారు. మందిరం కట్టే మనుషులు —భోజనాల విస్తర్లు తీసేసి శుభ్రం చేయటంతో—తమపని పూర్తిచేసుకోటానికి ఒక్కొక్క సామానూ చేరవేసుకుంటున్నారు.

అన్నిటినీ చూస్తూ పడకకుర్చీలో జార్లబడి పాటవింటున్న రంగారావు దేహాన్ని కదిపాడు. పచ్చగా ఆరోగ్యంగా నిగనిగలాడుతున్నాడు. కష్టపడి తిప్పుకున్న వంకీలతో జుటు! గొప్ప అందగాడని ఎవరయినా అనుకోకపోతారా! జానకి ఎన్నో వేళ్ళు విడిచిన వరస అతనికి!

'వస్తుంది! నేను వస్తానని తెలదా! ఆ ఏబ్రాసాడు ఒప్పుకుంటాడో లేదో! అమాత్రం ఒప్పించలేదేంటి?'

ఓ ముసిలాయనచుట్టూ కొందరు నడివయసువాళ్ళు చేరారు. అతను రిటయిర్డు ఛీఫ్ యింజనీర్! ఏనుగు చచ్చినా వెయ్యే బ్రతికినా వెయ్యే చేస్తుందిట! ఆయన నామధేయం వీరభద్రరావు! ఉద్యోగం విరమించినా, చేస్తున్నా ఒకేవిధంగా రెండు చేతులా ఆర్జిస్తున్నాడు అందుకు మనం ఆయన్ని తప్పు పట్టాల్సిన అవసరంలేదు. ఎందుకంటారా? ఒక గుంటవెధవని పిలిచి 'నువ్వెప్పుడయినా రూపాయి చూసావా?' అని అడిగితే 'చూశ్శేదం'టాడు.కొంచెం పెద్దయాక 'ఏరా వెధవాయ్ పది జూసేవా?' అంటే 'లేదుబాబాయ్' అంటాడు! మరికాస్త పెద్దయాక వంద చూశ్శేదనీ, వెయ్యి చూశ్శేదనీ అంటాడు. ఎప్పుడు? వాడు పూటకి టికాణాలేనివాడి కొడుకో...పూటకి దమ్మిడీమాత్రమే టికాణా ఉన్నవాడి కొడుకో అయితే....! అవునా?! మరో బుజ్జికొండని పిలిచి . వాడి బొక్కా గుండీలు సర్దుతూ... 'రూపాయి అంటూ నువ్వు మొదలెట్టేవేసుకో! అంటే బాక్‌లెట్టుకదా! అంటూ రూపాయ కాగితాన్ని ఉండ కింద చుట్టి నీమీద పడేసి నవ్వితే ...నీకు వెంటనే అరమవుతుంది .. వీడు ఉద్దండపిండం అని. మన ముసిలాయన పుటుకతో ఆ కోవకి చెందకపోయినా .. బిడ్డలని ఆ కోవకి చెందేలా చేసి...తృప్తిగా నిటూర్చాడు. కాని ...తృప్తిగా నిట్టూర్చి పొరపాటు చేసేనేమోనని అనుమానం కలిగి ..బాధపడి .. ఆ బాధ ఆపుకోలేక ... రిలీఫ్‌కోసం ... ఆరించటం ఉధృతపరిచాడు.

"నాది చాలా మంచి మనసు సుందరం! చీమకూడా నా కాళ్ళ కింద పడి నలిగితే సహించబుద్ధవదదేంటోగానీ ...! అందుకే ఎప్పుడూ శుభ్రంగా ఉంచటానికి నలుగురిని పెట్టాను. (ఎవరిని? లేదా దేనిని?) మొన్నటికి మొన్న ప్రేమ సమాజంలో భోజనాలు కూడా ...చెప్పకూడదనుకో! అంత యింట్రస్టుగా అడుగుతున్నావని....! ఆ! ఏమన్నను? వెధవది! ఏదీ గురుండి చావటంలేదోయ్! ఏ వ ని చే సి నా క్షమిస్తానుగాని అనాధలని—....

పెళ్ళి పెద్ద కాబోలు! సున్నగా బలిసిన బొజతో కదలలేక కదలలేక కదులుతున్న కడుపొచ్చిన గేదెలా ఉన్నాడు! కొడుక్కూ కూతురికీ ఒకేసారి పెళ్ళి తలపెట్టాడు! జనం ఆయననిచూసి జాలిపడుతున్నారు "ఒక్కచెయ్యి! ఏంచేస్తాడు! సరుకులు ఉన్నాయిగాని ..కంజాయింపు లేకపోత్తోంది!"

వెనకవైపు దొడ్డిలోకూడా పందిరి వేసారు! ఒకమూల గాడిపొయ్యి వ్యవహారం ఉంది. నలుగురు ఆడవాళ్లు చేరి మిఠాయి ఉండలు నొక్కుతున్నారు తమతరపు కుర్రవాళ్ళను పిలిచి మెక్కబెడుతున్నారు ఉండ లని. పెద్దగంబాళాలో నూనె మరుగుతోంది. మధ్యాహ్నం టిఫినుకోసం అటుకులు వేగుస్తున్నారు! కాఫీ డికాక్షన్‌కి గుండిగలలో నీళ్ళు మరుగుతున్నాయి.

మధ్యాహ్నం మూడవుతోంది' వెనకతట్టు గోడనుంచి అవతలివైపు రోడువరకూ ప్రదేశమంతా ఖాళీగా ఉంది. ఆఖాళీలోకి ఎంగిలి విస్తరాకులని విసిరేసిన నల్లటి వంట బ్రాహ్మడు చేతులు కడుక్కుంటున్నాడు!

వచ్చిన ప్రతి ఆకునీ తనే వశపరుచుకోవాలి! అయితే ప్రత్యర్థుల బలం ఎక్కువగా ఉంది! ఏం చేస్తాడు? ఆరాముడు రావణాసురుణ్ణి చావదన్ని సీతమ్మను తీసుకున్నాడు గానీ యీ రాముడు కుక్కల్ని కొట్టి ఎంగిలాకుల్ని తీసుకోలేక పోతున్నాడు. చివరకి రాజీకుదిరింది! హద్దులు నిర్ణయించబడినాయి. తన సరిహద్దుల్లోకి శత్రువు తొంగిచూడకుండా జాగ్రతపడుతూ ఆ విస్తరాకులని (సారీ! ఎంగిలాకులన్నడం నాకు అసహ్యంగా ఉందండి' మనవాడే .. మనుష్యుడే పడితే కుక్కలతో కుస్తీపట్టవచ్చు పోటీ పడవచ్చుగాని —యీ మనుష్యులు తినలేక వదిలేసిన వాటితో కుస్తీ పట్టాడని చెప టానికి... నామోషీగా ఉందిసార్!) నోటితో శుభ్రపరుస్తున్నాడు! కలవారిక్కూడా అటువంటికష్టం సామాన్యమేనట' తెచ్చుకున్న బుడ్డి ఖాళీ అయి-తీరవలసిన దాహం తీరనప్పుడు! (క్షమించాలి సార్! కలవాళ్ళ గురించి ఊహించటమేగాని నాకేం తెలియదండి! అందుకే వారు తెచ్చుకున్న బుడ్డు అయిపోవచ్చనీ .. దాహం తీరకపోవచ్చనీ ..వాగుతున్నాను)

కడుపు నిండటం రాముడు శత్రువులవైపు వీరోచిత దృక్కులు బరపటం .. జరిగాయి. వెయ్యి నాక్కుంటూ ఖాళీ ప్రదేశం నుంచి బయల్దేరాడు! వీధి కుళాయి కింద గుంటలో చెయ్యి కడుక్కుని నోరు తడి చేసుకున్నాడు!

వాల్తేరు రైల్వే స్టేషన్నుంచి చావులమదుంకి 'యేరోడ్డుకి ఇరుపక్కలా చిన్నచిన్న కొట్లూ... రైల్వే క్వార్టర్సూ పోస్టాఫీసు వంటివేగాక; ఓటర్లలిస్టుల్లోనూ జననమరణాల రిజిష్టర్లలోనూ అరుదుగా కనిపించే జనాభాకూడా చాలా ఉంది. ఆ జనావళికి చెందినవాడు రాముడు.

రారా! ఎల్దారి" అన్నాడు 'తోటోడు సూరిగాడితో వాడు కుంటివాడు పూర్తిగా కాలులేకపోలేదు ఉండికూడ ఉపయోగం లేని కొదిమంది మనుష్యులాగవచ్చు బడిపోయి వుంది. ముష్టివాడూ కుంటివాడూ అయిన ఆ కుర్రవాడి వయసువాడికే తెలియదు. వాడు ఎవరి మలినమో ఎవరి అగాఫలమో నోడిబైల్స్! ఊహ తెలిసిన దగ్గర్నుంచీ కుంటుతున్నాడు ఊహ పెరటగం మానేసింది. కుంటడం మాత్రం మామూలుగానే ఉండిపోయింది. మిగిలిన ఓచ్చగాళ్ళలా ఊరంతా తిరిగే అవకాశం వాడికి

**నిజం చె...ప్పెయ్యండి! లేకపోతే యీ వ్య...వ్య...వ్యవహారం పోలీసుల్దాకా పోతుంది! నేను ఎవణ్ణనుకుంటున్నారు? కొట్టు అమీనా శం...శం...శం...కర్రావు గురించి మీ యిలాకాలో ఏరౌడీగాణ్ణి అడిగినా ... టక్ ... టక్ ... టక్ మని చెప్తాడు!**

తక్కువ. అందువల్ల విసరాకుల విందులు వాడికి అరుదుగా లభిస్తాయి.

రాముడి మాటతో ఉషారుగా బయలేరాడు సూరిగాడు అతికష్టం మీద రెండున్నర మైళ్ళు నడిచే సరికి ఆరున్నర అయింది మైదానంలో ఆకులు పడే స్థలంలో గోడ వారనే మిత్రుణి కూర్చోబెట్టాడు రాముడు.

యీలోగా .. జానకి వచ్చింది. రంగారావు కళ్ళకి కళ వచ్చింది. వచ్చిన తొలి పదినిముషాల్లోనే మూడుమార్లు పెట్టె తెరిచింది. నాలుగుమార్లు జాకెట్లు మార్చింది. పది నిమిషాలూ పూర్తవగానే చీర మార్చింది. ఆరున్నర అయేసరికి మార్చటానికి తగిన చీరలు పెట్టో లేకపోయాయి. విచారంతో రంగారావువైపు చూసింది. జానకి మొగుడాడు పేకాటలో కుత్తుకలదాకా కూరుకుపోయిఉన్నాడు. రంగారావు అమితసంతోషంతో తల ఇరవయిమూడవసారి దువ్వుకున్నాడు. "ఎక్కడ చూసినా దిక్కుమాలిన జనం–" అని మూడు వందల నలభయ్యొకటోసారి సరిగా రెండు సెకన్లక్రితం తిట్టుకున్నాడు.

"బంతాట ఎప్పుడయినా ఆడావా రాఘవరావూ! చూసావ్! బంతిని ఫెడీమనిఒక్కతాపుతన్నితే మరొక్క సెకనులో నీ దగ్గరకు.... 'టకా' మని దిగుతుంది. జీవితం కూడా అంతె నోయ్! నువ్వు వద్దని అన్నకొద్దీ నువ్వే కావాలని వెంటపడుతుంది. డబ్బులు ఖర్చుపెట్టాల్సివచ్చినపుడు అయిదు రూపాయలయ్యేదగ్గర పది తగలెయ్! వెయ్యిరూపాయలులాభం వచ్చేదగ్గర రెండువేలు లాభం రాకపోతే నన్ను అడుగు! ఇంతకీ నేను చెప్పబోయే దేమిటంటే ..." వీరభద్రరావుగారి ఉపన్యాసం.

పట్టు చీర కట్టుకొన్న కామేశ్వరమ్మగారు గాడిపొయ్యి దగ్గరనుంచి వస్తూవస్తూ ఆగిపోయారు. సామాన్ల గదిలో నలుగురు కుర్రవాళ్ళుచేరి 'పాకెట్స్' తయారు చేస్తున్నారు. వాళ్ళ నోమారు పలకరించింది. మాట్లాడుతూనే ఉన్నా మనసంతా మరోవయిపు ఉంది.

'—ఎంత ముద్దొస్తోంది. కొత్తదే కాబోలు ధగధగా మెరిసిపోతోంది!' ఆమె చూపులు హారతిపళ్ళాన్ని తడిమితడిమితృప్తిపొందుతున్నాయి 'లతలూ అవీ చెక్కి ఏముండావాడు చేసాడోగాని.... వాడి కడుపుడకా!



చక్కగా చేసాడు !' అని ఓ అభినం దన పారేసారు. 'భజన చేసేటప్పుడు ....నాకన్న ఏమెక్కువని దానికా హొగరుమోత్తనం ?' అని ప్రశ్నించు కున్నారు. 'హారతి పళ్ళెం–' అని జవాబిచ్చుకొన్నారు.

'—నాకేం పోయిందిలే అని వూరుకుందామంటే ఊరుకోనిస్తుందా? 'పళ్ళెం ఎలా ఉంది వదినగారూ?' అంటూ వగలు పోతుంది ముదనాపసానిలా !.... కామేశ్వరమ్మ ప్రత్యర్ధి నామధేయం కథకి అనవసరం! ఒక్కోవారం ఒక్కొక్కళ్ళ యింటిదగ్గర భజనఏర్పాట్లు చేసుకున్నారు! మంగళం పాడేక హారతి యిస్తారు. ప్రసాదాలుపంచుతారు. కామేశ్వరమ్మ యింటో వెండి హారతి పళ్ళెం లేదు. నాలుగయిదు మార్లు కొడుకుతో అంది–'మడులా మాన్యాలా ? హారతి పళ్ళెం! ఆ మాత్రంతెచ్చి పెట్లలేవురా నాయనా? అందులోనూ బంగారందా పాడా? వెండిది....' కొడుకు పటించుకోలేదు. ఆవిడగారి అనేక తీరనికోరికలలో అదొకటయిపోయింది.

ఆవిడ బయటకు వచ్చినా మనసంతా హారతిపళ్ళెం దగ్గరే వదిలేసింది. అరటిపళ్ళగెలలోంచి తెంపిన (రహస్యంగా!) పండును కొడుక్కియ్యటానికి డాబా మీదకు నడిచింది.

విశాలమైన డాబా! గుడ్డివెన్నెల పడుతోంది. బాగా దగ్గరగా నిలబడితేగాని ముఖాలు స్పష్టంగా తెలియటంలేదు. చాలామంది జనం చల్లగాలికోసం గుంపులు గుంపులుగా చేరారు అందులో.

నరహరి కాస్తోకూస్తో పేరున్న రచయిత. చాలాకాలానికి పల్లెటూరునుంచి వచ్చిన ప్రాణమిత్రుడు కేశవరావుని ఒక్కనిమిషం విడువకుండా... సాహిత్య ప్రయోజనం గూర్చి.... చైతన్యం గూర్చి.. మాట్లాడుతున్నాడు.

"—నిజంరా! ఎంత బాధగా ఉంటుందో చెప్పలేను అందరినీ తన్ని వాడికి అన్యాయం జరక్కుండా చూడాలనిపిస్తుంది. ఓ మారు అలాగే జరిగింది ..." అంటున్నాడు. పేదలకోసం తను నిలబడిపోయిన సంఘటనలను పుంఖాను పుంఖాలుగా 'చవులూరు విధానాన' వరిస్తున్నాడు.

"అయితే ఒకటి! ముషివాళ్ళు ఎందుకూ పనికిరారు. వాళ్ళు 'ఉత్పత్తి'లో భాగం పంచుకోరు. 'సేవ'లలో కూడా కలిసిరారు అందుకే వాళ్ళలో 'చైతన్యం' ఉండదు..."

అకస్మాతుగా నరహరి దృష్టిని మళ్ళిస్తూ కేశవరావు పెరటిగోడ వైపుకి చెయ్యిచాపి .. "అక్కడెవరో ఉన్నట్టున్నారురా!" అన్నాడు నరహరి కూడా పరకాయించాడు దూరంనుంచి పడుతున్న స్ట్రీట్ లైట్ వెలుతురులో స్పష్టాస్పష్టంగా కనిపిస్తోంది ఆ ప్రదేశం. 'ఎవడో ముష్టివాడు కాబోలు! ఎంగిలాకుల కోసం కూర్చున్నట్టున్నాడు...." అన్నాడు నరహరి. ముషివాళ్ళ దయనీయస్థితిగూర్చి మరింత 'ఉద్విగ్నత' చెంది .. స్నేహితుడి గుండెలు పిండేలా .. మాటాడటం ప్రారంభించాడు.

పెళ్ళి ముహూర్తం 7–54 కి జనం పెళ్ళిపందిట్లో గుమిగూడారు ఎనిమిదిన్నర అయేసరికి కరెంటు పోయింది. జనం గొల్లుమన్నారు. పిల్లల ఏడుపులు! పెద్దవాళ్ళ విసుగులు! "ఇన్ని పెళ్ళిళ్ళూ ఇన్ని కార్యాలూ చేసాడు! పెట్రోమాక్సు లైట్లు ఓ నాలుగు తెప్పించి ఉంచుకోవాలని తెలీదూ!"

"పాపం! ఆయన తప్పేముంది? పెద్ద కొడుకు బోర్డులో 'ఏ. యీ' గదా! కరెంటు పోకుండా అరేంజ్ చేసుకునే ఉంటారు!"

"అమెరికాలో కరంటు కూడా ప్రైవేటేట ఎన్నినిమిషాలు కరంటు పోతుందో అన్నినిమిషాలకూ డబ్బు పే'జేస్తారట! అదే మనదేశంలో"

"వెధవ పీనుగపిల్ల! చచ్చిపోతున్నాను! ఏణ్ణార్ధవయినా చంకొదలదు!"

"పోన్లే పెళ్ళి ముహూర్తందాటిపోలేదు..."

"యీ టయిమ్ ముహూర్తాలు చికాకేలెండి! భోజనాలు బాగా వేళమించి పోతాయి..."

ఎనిమిదీ యాభయికి కరంటు వచ్చింది. పిల్లాపీచూ ఆనందంతో గొల్లుమన్నారు.

పెళ్ళి పెద్ద చెవిలో ఎవరో ఏదో గుసగుస లాడారు. చెమటలు కారుతున్న భారీ శరీరాన్ని విరుతువ్వాలుతో తుడుచుకుంటూ ఆయనపురోహితుడి చెవిని ఆశ్రయించాడు. "దానికేముంది నాన్నా! అలాగే కానిద్దాం! హారతి యిచ్చి నూతన దంపతులను పీటల మీంచి లేవదీసేసి.... భోజనాలు పూర్తయాకే జరుపుదాం... తతిమ్మా తంతు' "పురోహితవర్యులు వాక్రుచ్చారు.

"హారతి పట్రండి తల్లీ!" ఆడపడుచులు పరుగెత్తారు.

"యిక్కడే పెట్టానే!" అంది తల్లి గాభరాగా సామాన్లన్నీ చిందరవందర చేస్తూ.

"నీమొహం! అక్కడే పెడితే ఏమవుతుంది సరిగ్గా గుర్తుచేసుకో!" పెద్ద కూతురు కసిరింది. "నా వల్ల కాదు! యింకేం గుర్తు చేసుకొంటానూ. ఏదిక్కుమాలినాళ్ళో హొట్టన పెటేసుకున్నారు..." గుడ్డుకి గుక్కెడు నీళ్ళు గుక్కుకుంది తల్లి.

"శుభమాఅని పెళ్ళి చేసుకుంటూ నటింట్లో ఏడుపులేమిటి వదినా!" కామేశ్వరమ్మగారు వచ్చారు.

వార్త వ్యాపించింది. జనం పోగయి పోయారు.

"వెండిదిట....!" "ఎన్ని తులాలో.... ?!" "వెండిదయితే మాత్రం తక్కువుందేంటండీ....!" "మావూళ్ళో ఓమారు ఏంజరిగిదంటే...." "కంగారేగాని.. ఎక్కడో పెట్టి ఉంటారు!"

ఎవరో అన్నారు.


"చూడండి మాస్టారూ! దొంగతనానికి మూలకారణం బీదతనం! హొట్టగడవని వాళ్ళు ఎవరయినా యీపని చెయ్యవచ్చు! ఇంతకీ మీ పనిమనిషి ఎవరమ్మా!"

"సోములమ్మ! అబ్బె!! అదలాంటిది కాదన్నయ్యగారూ ?"

"యిదెక్కడి వెర్రి తల్లివమ్మా! ఎవరికి ఎప్పుడు వుండుపుడుందో పరమేశ్వరుడికయినా తెలియదమ్మా!"

పనిమనుషుల్ని పోగెయ్యటానికి యిద్దరు ముగ్గురు పూనుకున్నారు.

అదీ కారణం -ఎస్. రవిశంకర్





వాగ్దానాలు


ఒక ఊళ్లో నాయకుడుగారు ఎన్నికల ఉపన్యాసం దంచేస్తున్నారు

"గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు నెరవేర్చుంటే ఈ పాటికి మీరు నూతిలో పడి వుండేవార" అన్నాడో గడుగ్గాయి సభలోంచి.

"అదేం?" హూంకరించారు నాయకుడుగారు

"ఎంలేక–మీరిప్పుడు నిలబడ్డచోట నుయ్యి తవ్విస్తానని వాగ్దానం చేశారు" అన్నాడా గడుగ్గాయి

—ఎస్. సీతాలక్ష్మీనాయుడు (శ్రీకాకుళం)



టాబ్లెట్!

"మీరు ట్యాబ్లెట్స్ బిజినెస్ చేస్తున్నారు కదూ!" అడిగాడు రవణ, రావుని.

"మీకెలా తెలుసు?" ఆశ్చర్యపోయాడు రావ్.

"అబ్బే ఏంలేదు! బ్రహ్మాండమైన జోకులు వేసినా మీరు నవ్వకపోతేనూ ....."

—లలిత. ఎస్. మూర్తి
(హైదరాబాద్)

"వనిముండలు ఎలాంటి వాళ్ళంటే...."

"మగ పెళ్ళివారి తాలూకు మనుషుల్ని కూడా రప్పిస్తే బావుంటుందేమో!"

పెళ్ళి పెద్ద కాస్సేపు నసిగి.... చివరికి స్వయంగా వియ్యంకుడిని కలిసాడు.


"మరోలా భావించకండి బావగారూ! యిదీ సంగతి"

వియ్యంకుడు కళ్ళజోడు తీసి పంచెతో తుడుస్తూ అన్నాడు.

"బలేవారే బావగారూ! వస్తువన్నాక మీదయినా మాదైనా ఒక్కటే! అంత సిగ్గుపడితే ఎలాగవుతుందండీ? పదండి పదండి! నేనూ వస్తాను! ఒరేయ్ వెంకట్రావ్! పని వాళ్ళందర్నీ రమ్మను!"

రెండవ పెళ్ళివారు ఆడపిల్ల నిచ్చుకొనేవారుగనక వారి పనిమనుషుల్ని కబురు అందకుండానే పంపించారు!

"నిజం చె.... ప్పెయ్యండి! లేకపోతే యీ వ్య... వ్య.... వ్యవహారం పోలీసుల్దాకా పోతుంది! నేను ఎవణ్ణను కుంటున్నా....? కోర్టు అమీనా శం.... శం.... శం.... కర్రావు గురించి మీ యిలాకాలో ఏరౌడీగాణ్ణి అడిగినా.... టక్....



టక్.... టక్ మని చెప్తాడు! ఓ పట్టాన నేను దీన్ని విడిచి పెట్టను! ఆ! ఏ... ఏ... ఏమనుకుంటున్నారో. మర్యాదగా ఇ.... ఇచ్చెయ్యండి' " ఆ 'ఉపన్యాసం.

"ఓరి బాబో! నాకేం తెల్దు!...." నెత్తీ నోరూ మొత్తుకుంటున్నారు" "మా కెరికనేదు తండ్రో!" పనిమనుషులు!

"వీళ్ళు మర్యాదగా చెబుతారుటండీ! గుండెలు తీసిన బంటులు పూర్వం యిలాంటివేమయినా జరిగితే కొరడాలుచ్చుకుని వెముడాలెక్క తీసే వారుట"

"ఓపని చేస్తే బాగుంటుంది" వీరభద్రరావు. జనం భక్తిగా చూసారు. "ఒక్కొక్కళ్ళనీ పిల్చి వాతలువేస్తాం వెయ్యి పట్టమనాలి. వెధవలు! అలగా వెధవలు గదా గుడ్డినమ్మకాలు! తప్పు చెయ్యక పోతే... ఎందుకు కాల్తుందను కుంటారు! పూర్వం నిజంగా కాల్చేవారనుకో 'సుందరం! ప్రభుత్వమన్నదొకటి వస్తోందిగదా యిప్పుడు! ఊరికే భయపెడతాం! ఎవడో ఒకడు బయట పడతాడు!"

ఎందువల్లో ఎవరూ ఆయన ప్రతిపాదనను సమర్థించ లేదు.

"నాకు తెలియకడుగుతాను శంకర్రావూ! వీళ్ళే చేసేరనేముంది? నాలుగు వేళ్ళూ నోట్లోకి పోనివాళ్ళు మనలో మాత్రం లేకపోలేదుగదా!" అన్నారు ఎవరో!

"ఉన్నారనుకోండి! ఎంతయినా కావలసినోళ్ళం గదా! బావోదనుకుంటా...ను"

"ఏడిసినట్టుంది! సొమ్ము పోయేడున్నుంటే బాగోక పోడమేమిటండీ? ఏవమ్మా! ఎవరి మీదనయినా అనుమానం 'ఉందా...?"

"లేకేం? దేశంలో బీదోళ్ళకు కరువా! తమ చుట్టాల్లో మాత్రం వాళ్ళ సంఖ్యకు కొదవా?' అనుకుందిగా బోలు! పెళ్ళిపెద్ద భార్య నోరు తెరవ బోయింది.

పెళ్ళిపెద్ద ఆవిణ్ణి పక్కకు లాక్కు పోయాడు పోయినసొమ్ము ఎలాగూపోయింది. ఫలానా వాళ్ళ యింటికి వెళ్తే అవమానం చేసారన్న మాట మాత్రం మిగులుంది! నోరు మూసుకో!"

వాళ్ళు యిద్దరూ తిరిగి వచ్చేసరికి ఎవరో ఏదో అన్నట్టున్నారు! ఏదో వార్త వచ్చినట్టుంది! చేతికి దొరికిన పేళ్ళనీ.... కర్రలనీ పట్టుకుని కొందరు పరిగెత్తుతున్నారు!

"పట్టు కోండి! పట్టుకోండి!" అరుపులు.

కుక్కలు పరిగెత్తాయి! పందులు పరిగెత్తాయి! రాముడు పరిగెత్తాడు! కొందరు వాడి వెంట బడ్డారు! కొందరు సూరిగాణ్ణి పట్టుకుని యీడుచుకు వచ్చారు.

"ఎంగిలాకుల కోసం కూకున్నాం!" ఏడుస్తున్నాడు.


ఎవ్వరూ వినిపించుకోటం లేదు! ఎక్కడుంచిదో చెప్పెయ్యమంటూ... "లంజకొడకా! ఎంతమందొచ్చార్రా మీరు?"

రాముణ్ణి వెంట తరిమిన వాళ్ళు వట్టి చేతులతో తిరిగి వచ్చేసారు. 'దొంగవెధవ! తప్పించుకున్నాడంటూ..' వాళ్ళతో మనబోటోళ్ళు ఎక్కడ గాలగలమండీ!' అంటూ"

---

వెరైటీ

-స్వరూప్




---

కేశవరావు ముందుకు వచ్చి... "రెండు గంటలక్రితం వీణ్ణిచూసాను. ఎంగిలాకుల కోసం కూర్చోడం నిజమే అయుంటుంది" అన్నాడు.

నరహరి అతన్ని వారిస్తూ అన్నాడు.. "ఊరుకోరా రెండు గంటల క్రితం బాగానే చూసావులే! వీడు ఎంగిలాకులకోసమే ఉన్నాడో వెండి కంచాలకోసం ఉన్నాడో నీకూనాకూ ఏంతెల్సు?"

కేశవరావు వాదించాడు" .. వీడు దొంగే అయి.... అవకాశం పట్టుకు పోయినట్టయితే.... జరిగి గంటయిందిగదా!.... అక్కడే ఎందుకు కూర్చుంటాడు? 'పట్టుకోండ్రా నాయనల్లారా! అనడంపరదాయా!?

అందరూ నవ్వారు! ఓ అనుభవజ్ఞుడు కలగజేసుకున్నాడు-"నీకు బొత్తిగా అనుభవం లేదబ్బాయ్! అందులోనూ పల్లెటూరు నించివచ్చావేమో! దొంగల సైకాలజీ నీకేం తెల్సు? చేయాల్సిన పని చల్లగా కానిచ్చేసి ఇంకా ఏమయినా దొరుకుతాయేమోనని... కాచుక్కూర్చున్నట్టున్నాడు! కుంటి వెధవ కావటం వల్ల దొరికాడు గాని... లేడిలా పారిపోడూ...."

ఆ మాటల్తో సూరిగాడే దోషిఅని రుజువయి పోయింది.

వాడిదగ్గర్నుంచి కూపీ లాగే ఉద్దేశ్యం మినహాయించి ఎవ్వరికీ వాడి పట్ల అపకారచింతన లేదు. కూపీలాగటమంటే మాటలా? పక్కలో మోచేతి పోటు! నడుం మీద కాలి కొద్దితాపులు! మొహం మీద పిడికిలిపోట్లు! చెంపలమీద అరచేతి చరుపులు!

విదేశాలలో 'క్రూరమయిన వినోదాల పట్ల జనంకి మోజు' అని చాలా మంది తేలికగా చూస్తారు. యీ పుణ్యభూమిలో ప్రజలు ఎదుటి వాళ్ళని బాధలుపెట్టే కార్యక్రమాలు చూడలేరుట! నిజమే మరి! చూడలేక కళ్ళు మూసుకుంటారు! వినలేక చెవులు మూసుకుంటారు! కాని.... వెంటనే తెరుస్తారు! మళ్ళీ చూచే భాస్సు రాదేమోనన్నంత కక్కుర్తితోచూస్తూ.... 'చచ్చుచూ' అనూ... 'అయ్యో పాపా'లనూ... వీలయినంత జాలిగుండెతో వినురుతూ!

"చస్తాడేమోనర్రా! ఇంక ఊరుకోండి!" ఎవరో అరిచారు.

కొట్టడం ఆగిపోయింది!

గుంపులో 'ఉన్నప్పుడుసాహసం ప్రదర్శించే పిరికివాడు ఒకడు ఆఖరు దెబ్బ కొట్టి, భయంతో వణుకుతూ, వాడు స్పృహలో ఉన్నాడో లేడో పరీక్షించాడు!

రోడ్డు మీదకు తీసుకుపోయి దూరంగా పారేసారు సూరిగాణ్ణి.

"పదండి! పదండి భోజనాలకి"

రాత్రి రెండు గంటలకి రంగారావు సిగరెట్టు కాల్చుకోడానికి వచ్చాడు. గదిలో దుప్పటి తీసుకొంటున్న కామేశ్వరమ్మగారు కనిపించారు....

"థాంక్సండీ! ఎవరూ మమ్మల్ని చూడలేదు గదా!" అన్నాడు.

"అబ్బే! పురుగుకయినా తెలియదు! ఎవరో వస్తే మాటల్లో పెట్టి పంపేసాను! రేపు సాయంకాలం అలా వచ్చివెళ్తావుగదా!" కామేశ్వరమ్మగారు నర్మగర్భంగా అన్నారు. యిద్దరూ నవ్వుకున్నారు.

నాల్గురోజులు పోయాక కామేశ్వరమ్మ గారింట్లో భజనకి జానకి వెళ్ళింది! భజన పూర్తయాక అఖండంగా వెలుగుతున్న హారతిపళ్ళెం తీసుకొని.... కామేశ్వరమ్మ గారు అందరిదగ్గరకీవస్తూ...జానకిదగ్గరకు వచ్చారు.

హారతి కళ్ళకి అద్దుకుంటూ చిన్నగా నవ్వింది జానకి. ఆ యిద్దరి ముఖాలూ ఆ వెలుగులో కళకళలాడుతున్న సమయంలోనే వాల్తేరు రైల్వే స్టేషను సమీపంలో చెత్తప్రదేశంలో సూరిగాని ముఖం కళ తప్పిపోయింది. ***

---



మేలే!

"యాభై రూపాయల పుస్తకం పదిహేను రూపాయలకు సెకండ్ హాండ్ షాపులో కొన్నాను" అన్నాడు ప్రవీణ్

"మేలే" అన్నాడు కిరణ్ పుస్తకం చూస్తూ

"షీమేల్ కాదని నీకెలా తెలుసు?" నోరు వెళ్ళబెట్టాడు ప్రవీణ్

- ఎమ్. ఆర్. అరుణకుమారి (విస్సూరు)